# 119. (237)

"ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము" 1 యోహాను 3:16

పల్లవి: దైవతనయా క్రీస్తు నాధుండా - అయ్యా
పాపులకై ప్రాణమిచ్చితివా
దేవుడే నిను పంపినాడా

1. పాపులకై వచ్చినావా పాపులను కరుణించినావా
ప్రాణదానము చేసినావా - దేవా
పరలోకము తెరచినావా ||దైవ||

2. కల్వరిలో కార్చినట్టి దివ్యరక్తముచే మమ్ము
కడిగి పావన పరచినావా - దేవా
కడకు బూరతో రానై యున్నావా ||దైవ||

3. మరణము జయించినావా మరణ ముల్లు విరచినావా
మహిమతోడ లేచినావా - దేవా
మాదు చింతలు దీర్చినావా ||దైవ||

4. ధరణిలో అతి దుష్టులముగా దారి తెలియక దూరమైతిమి
ధరణికే ఏతెంచినావా - దేవా
మాదు చింతలు దీర్చినావా ||దైవ||

5. ఆదియంతము లేనివాడ అందరికిని దేవుడవు
అల్ఫయు ఓమేగయు నీవేగా - యేసు
ఆర్భటించుచు రానైయున్నావా ||దైవ||